6. యేసువచ్చు టెఱిగి మార్త - యెదురు గానుc బోయి తనదు = దోసిలొగ్గి మ్రొక్కి ప్రభువు - తోడc బల్కెను ॥వినరె॥

7. కర్త నీకు దేవుcడిచ్చు - ఘనబలమెఱుగుదును సత్య = వర్తి విచట [1]లేని కతన - [2]వ్రాలె లాజరు ॥వినరె॥

8. పిదప మరియవచ్చి క్రీస్తు - [3]పదయుగమున [4]కొరిగి యేడ్చి = మొదట మార్త పలికినట్లు - [5]సుదతి పలికెను ॥వినరె॥

9. అపుడు కర్త వారిపలుకు - లాలకించి మదిని మూల్గి = కృపకుc బాత్రు రాలితోడ - నపుడు నడిచెను ॥వినరె॥

10. నడిచి లాజరుని సమాధి - కడకుc జేరి గుహను మూయc = బడిన రాయి తీయుcడనుచుc - ప్రభువు చెప్పెను ॥వినరె॥

11. యేసుతోడ మార్తపలికె - నీ సమాధినునిచి నాల్గు = [6]వాసరంబులయ్యెc గంపు - పట్టి యుండదా ॥వినరె॥

12. దాని నమ్మి చూడుమని మ - హానుభావుc [7]డాత్మబలము = [8]నూని తండ్రికపుడు స్తోత్ర - మొనరcజేసెను ॥వినరె॥

13. లాజరు సమాధినెడలి - రమ్ము లెమ్మటంచు [9]లోక = పూజితుcడు మహా [10]రవంబుc - [11]బూని పల్కెను ॥వినరె॥

14. మరణమైనవాcడు ప్రాణ - భరితుcడగుచు లేచి వచ్చెc = [12]తరుణులధిక [13]హర్షలైరి - [14]పెదజనంబుతో ॥వినరె॥

15. కన వినంగ రాని యిట్టి - ఘన మహాద్భుతంబుc జూచి = జనులు క్రీస్తు యేసునాధు - ననుసరించిరి ॥వినరె॥

16. కనుక మనము వానిc జేరు - కొని సుఖంబుc బడయవచ్చు = మనసు నిలిపి యతనియందు - [15]మనుట మేలగున్ ॥వినరె॥

- పురుషోత్తము చౌధరి

---

[1]లేనందున. [2]మరణమొందెను. [3]రెండు పాదములకు. [4]మ్రొక్కి. [5]స్త్రీ. [6]దినములు. [7]స్వకీయమైనబలము. [8]వహించి [9]లోకముచేత పూజింపబడదగినవాcడు. [10]ధ్వని [11]వహించి [12]స్త్రీలు. [13]సంతోషించిరి. [14]ఇతర. [15]బ్రతుకుట.



## 151 పుట్టుగ్రుడ్డికిc జూపునిచ్చుట

రా - నవరోజు    తా - త్రిపుట

అందమైన క్రీస్తు కథ మీ - రాలింపరయ్య ॥అందమైన॥

1. పొందుగ శిష్యులతో యేసు - పోవుచుండు మార్గమందు - ముందుగ [1]వీక్షించి రొక్క పు [2]ట్టంధకుని = అందుc గొందఱు శిష్యు - లాత్మలో భావించి - రెందు కీతcడు [3]చీక - య్యెను దీని విధమేమో - డెందములనుc గల్గు - సందియములు వీడ - విందమనుచు లోక - [4]వంద్యుని సంతతా = నందుని మనుజ - [5]నందనుని నడిగిరప్పు ॥డందమైన॥

2. చీకువాcడై జన్మించుటకుc జేసెనా దుష్కృతము నితcడు - లేక వీని [6]జననీ జనకు - లేమి చేసిరో = యీ కారణముc దెల్పు - మోకర్త యిపుడీవు - మాకంచు తను వేcడ - లోకేశ్వరుండు ని - రాకారుc డితనియం - దీకార్యములుc జూపc - బ్రాకటముగc జేసెc - గాక వేరొకవిధము = లేకున్నదని తెల్పి - చీకుc బ్రోవc దలంచె ॥నందమై॥

3. బురద వాని కన్నులందుc - [7]గరములతోc [8]జమిరియొక్క - చెఱవులో [9]బ్రక్షాళించుటకు - సెలవిచ్చెc బ్రభువు = బిరబిర నయ్యంధుc - డరిగి యేసుని పల్కుc - దిరముగ మదినమ్మి - [10]సరసిలో మునిcగి సుం - దరమైన నేత్రముల్ - ధరియించి యానంద - భరితుడై చనుదెంచు - [11]తఱివాని పొరుగింటి = నరులబ్బురముగc జూ - చిరి మార్మోమగువాని ॥నందమైన॥

4. చూపులేని గ్రుడ్డివానిc - జూడc గలుగcజేయువాcడే - పాపాంధకార [12]మగ్నుల నా - ప్రభువే రక్షించు = పైపైని మనకన్ను - చూపు చూపది గాదు - లోపలి కనుగుడ్డి - యైపోయి యున్నది - యాప [13]త్పరంపర - లోc బొరలుచున్నాము - కాపాడుమని యేసు - శ్రీ పాదములుc బట్టి = చూపు లోపలి చూపుc - జూచి యానందింత ॥మందమైన॥

- పురుషోత్తము చౌధరి

---

[1]చూచిరి. [2]గుడ్డివాని. [3]గుడ్డి. [4]స్తోత్రింపబడిన. [5]కుమారుని. [6]తలిదండ్రులు [7]చేతులతో. [8]వ్రాసి. [9]కడుగుకొనుటకు. [10]చెఱవులో. [11]సమయమున. [12]మునిగిన. [13]సమూహము.